విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం

సంపుటి: 2 సంచిక: 363 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ గురువారం, సెప్టెంబర్ 18 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


**పంచాంగం - 18 సెప్టెంబర్ 2025 - గురువారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - వర్ష ఋతువు
భాద్రపద మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:08
సూర్యాస్తమయం - సా. 6:12
తిథి - ద్వాదశి రా. 11:27 వరకు
తరువాత త్రయోదశి
సంస్కృత వారం - బృహస్పతి వాసరః
నక్షత్రం - పుష్యమి ఉ. 6:29 వరకు
తరువాత ఆశ్లేష
యోగం - శివ రా. 9:33 వరకు
కరణం - కౌలవ ఉ. 11:31 వరకు, కౌలవ ఉ. 11:31 వరకు
వర్జ్యం - రా. 7:38 నుండి రా. 9:16 వరకు
దుర్ముహూర్తం - ఉ. 10:09 నుండి ఉ. 10:57 వరకు, మ. 2:59 నుండి మ. 3:47 వరకు
రాహుకాలం - మ. 1:40 నుండి మ. 3:11 వరకు
యమగండం - ఉ. 6:08 నుండి ఉ. 7:38 వరకు
గుళికాకాలం - ఉ. 9:09 నుండి ఉ. 10:39 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:32 నుండి తె. 5:20 వరకు
అమృత ఘడియలు - తె. 5:27 నుండి ఉ. 7:05 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:46 నుండి మ. 12:34 వరకు

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

- పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం
- అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం



హైదరాబాద్ సెప్టెంబర్ 17:ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు



# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదిరింపులకు లొంగేది లేదు

**ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం**
**మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ**

భోపాల్, సెప్టెంబర్ 17 :నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహి స్తున్నాం అని మోదీ అన్నారు.

మిగతాది 2లో...



# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

**అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు**
**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్**

హైదరాబాద్ సెప్టెంబర్ 17: తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు.

మిగతా 2లో...



# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

- 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం
- పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న
- అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం


2లో.





# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

## తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



- దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం
- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం

హైదరాబాద్ సెప్టెంబర్ 17:నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

**చంద్రబాబు కృషి వల్లనేపెట్టుబడుల రాక**
**యూకే బిజినెస్ ఫోరమ్ కార్యక్రమంలో లోకేశ్**




లండన్,సెప్టెంబర్17: స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు.

మిగతా2లో...



# తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోంది: కవిత

హైదరాబాద్ సెప్టెంబర్ 17: తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. తెలంగా ణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఎంఎల్‌సి కవిత ఆవిష్కరించారు.కవిత మీడియాతో మాట్లాడారు.17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శిం చారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు.

# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు.




మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకు ట్రిబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..



(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపుని చ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళు లర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలు పెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

## 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం

## పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న

## అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

## ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

**హైదరాబాద్ సెప్టెంబర్ 17:**తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చి నట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేం దుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమిం చారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తు న్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్య ప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

## గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పడే ఎందుకు

## పేదలకు వైద్యం ఆపడం సరికాదు

## ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన

**/హైదరాబాద్ సెప్టెంబర్ 17:**రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యా రోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందు కు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.10 0 కోట్లు- విడు దల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినం దున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

# పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం: రేవంత్

**/హైదరాబాద్ సెప్టెంబర్ 17:** విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల

TO-DAY TELANGANA News Channel

## సీఎంఆర్ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు





**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో మిల్లర్లతో, అధికారుతో జిల్లా కలెక్టర్ సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సి ఎం ఆర్ గడువు నవంబర్ 12 నాటికి పెంచడం జరిగిందని మిల్లర్లు అందరూ సహకరించి గడువు నాటికి సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అలాగే మిల్లులను ఎప్పట ికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ సీఎంఆర్ పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు. వచ్చే సీజన్ కు సంబంధించి ప్రతి మిల్లర్ తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించవలసిందిగా ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశమునకు జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఎస్ఓ మోహన్‌బాబు,డిఎంరాము,ఎస్ శ్రీనివాస రెడ్డి,మిల్లర్లు, అధికారులు, సిబ్బంది, హాజరైనారు.

## విద్యార్థులకు గంజాయి వలన కలుగు దుష్ఫలితాల గురించి వివరణ



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

సూర్యాపేట టౌన్ సిఐ గారు ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని భాష్యం వృత్తి కళాశాలలో నిర్వహించిన ప్రజా భరోసా కార్యక్రమంలో పట్టణ సిఐ గారు వెంకటేష్ గారు మరియు టూ టౌన్ ఎస్ఐ గారు శివతేజ గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు గంజాయి వలన కలుగు దుష్ఫలితాల గురించి వివరించినారు మరియు సమాజంలో గంజాయి వలన యువత పెడత్రోవ పట్టి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలియపరిచినారు. విద్యార్థులు బాల్యంలోనే విద్యార్థి దశలోనే వారి భవిష్యత్తు కోసం మంచి కలలు కంటూ మంచి లక్ష సాధనకు మంచి పునాదులు వేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడినారు. తల్లిదండ్రులు గ్రామాలలో ఎంతో కష్టపడి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసంఎంతో వెచ్చిస్తున్నందున తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని చెప్పారు

## స్వచ్ఛత హి సేవ 2025 పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి

**- కేంద్ర ప్రభుత్వం నిర్వహించు చున్న**




**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** స్వచ్ఛతాహిసేవ కార్యక్రమంలో భాగంగా 17సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించుట జరుగుతున్నది అని మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంత రెడ్డి అన్నారు దానిలో భాగంగా రూపొందించిన పోస్టర్ ఆవిష్కరించి, మున్సిపల్ సిబ్బంది,అధికారులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం పరిసరాల పరిశు భ్రత మనందరి బాధ్యత అనే నినాదంతో మున్సిపల్ కార్యాలయం నుండి స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని చెత్తని మున్సిపాలిటీ వాహనానికి అందించాలని గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ లేకుండా చేయాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రోడ్డు వరకు జరగబోయే స్వచ్ఛత సేవా కార్యక్రమంలో విద్యార్థులు ఎన్జీవో సంఘాలు ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్,డి.ఇ.సత్యారావు, ఆర్వో కళ్యాణి,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీపీఓ సోమయ్య,యండిగౌసుద్దీన్ ,ఎస్.ఎస్.అర్.ప్రసాద్,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విలీనం,విమోచన,విముక్తి కాదు సెప్టెంబర్ 17 తెలంగాణకు ముమ్మాటికి విద్రోహ దినమే

**- సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్**





**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :**

విలీనం,విమోచన కాదు సెప్టెంబర్ 17న తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహ దినమేనని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న,పేర్ల నాగయ్య అన్నారు.ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సెప్టెంబర్ 17 విద్రోహ దినాన్ని నల్ల జెండాలతో నిరసన తెలియజేస్తూ పాటించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పేర్ల నాగయ్య లు పాల్గొని మాట్లాడుతూ నాటి నిజాం ఫ్యూడల్ భూస్వాములకు వ్యతిరేకంగా, జాగీర్దార్లకు జమీందారులకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఆనాడు వీరోచిత పోరాటాలు నిర్వహించినారని కొనియాడినారు. గ్రామాలలో జరుగుతున్న వెట్టిచాకిరికి, బానిసత్వానికి వ్యతిరేకంగా, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజలు విరోచితంగా సాయుధ పోరాటాన్ని నిర్వహించినారు అని అన్నారు. నాటి రజాకర్ల సంఘానికి కాసింరిజ్వి అధ్యక్షుడిగా కొనసాగితే, విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షుడిగా ఉన్నాడని, అన్ని మతాలలోని పేదలను దోచుకోవడం వెట్టిచాకిరి చేయించుకోవడమే వారి లక్ష్యంగా కొనసాగిందని అన్నారు. ఆనాడు దేశముకులు జమీందారులు స్త్రీలను చరబట్టని రోజంటూ లేదంటే అతిశయోక్తి కాదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు సంఘం నాయకత్వంలో గుతపల సంఘం పెట్టుకొని నాలుగువేల మంది అమరుల త్యాగాలతో 3000 గ్రామాలలో ఎర్రజెండాలని ఎగరేసి, గ్రామ స్వరాజ్యాలను ఏర్పరచుకొని లక్షలాది ఎకరాల భూస్వాముల భూములను హస్తగతం చేసుకొని పేద ప్రజలకు పంచిపెట్టడం జరిగింది అన్నారు.1942 నుంచి 51 వరకు ఈ పోరాటాలు ఉధృతంగా కొనసాగినాయని పేర్కొన్నారు. తెలంగాణలో సాగుతున్న ప్రజా పోరాటాలను చూసి, కాళ్లలో వణుకు పుట్టిన నాటి నెహ్రూ – పటేల్ సైన్యం అనేక కుట్రలు కుతంత్రాలతో కమ్యూనిస్టు నాయకులను హతమార్చి, ప్రజల్ని భయపెట్టి తెలంగాణను భారత భూభాగంలో చేర్చుకున్నారని అన్నారు. అందుకే సెప్టెంబర్ 17, తెలంగాణ విలీనము కాదు, విమోచనము అంతకన్నా కాదు, అది ముమ్మాటికి విద్రోహ దినమేనని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చారు. నేటి పాలకవర్గాలు వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరించాలని చూస్తున్నారని, అది మతపరమైన పోరాటం కాదని అన్ని వర్గాలపై జరుగుతున్న దోపిడికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటం అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు,నాయకులు పుప్పాల అంజయ్య, ఉత్తరాది మోహన్, పోలేపాక ఉప్పలయ్య, ఉత్తరాది రాజేష్, ప్రగతిల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్ట రమేష్, పిడిఎస్యు జిల్లా నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్, ఉత్తరాది నితిన్ పాల్గొన్నారు.

## ప్రయాణ సమయంలో మన జాగ్రత్తలే మనకు రక్ష - ఎస్పి. నరసింహ ఐపీఎస్

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**




సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసు సిబ్బంది తనిఖీలను ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు పరిశీలించారు. ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భద్రత పరమైన అంశాల గురించి వివరిస్తూ తనిఖీలు నిర్వహించాలని ఎక్కడ కూడా విపరీతమైన ధోరణికి వెళ్లకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు. రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహించే వారిని వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా వ్యాపారాలు సర్దుబాటు చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. వ్యాపారులు ఎవరు కూడా రోడ్డు అని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు.తనిఖీల వద్ద వాహనదారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలు, వాహనదారులు రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని సురక్షితంగా గమ్యం చేరుకోవడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని అన్నారు, అన్ని అనుమతి పత్రాలు, లైసన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కోరారు. విలువైన వస్తువులు, నగదు తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. వాహనదారులు వాహనాలపై అతివేగం గా వెళ్లవద్దని వాహనానికి సామర్థ్యానికి మించి రవాణా చేయవద్దని సూచించారు. ముందు జాగ్రత్తలు మనకు రక్షణ అని తెలిపారు.

## బిసూర్యాపేట పట్టణంలో ఎస్బిఐ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ నందు భద్రత తనికి చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

**- బ్యాంకుల నందు గల ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడం బ్యాంక్ అధికారుల విధి, వాటి దుర్వినియోగానికి పాల్పడకూడదు - ఎస్పి.**

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**



భద్రత చర్యల్లో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల ఎస్బిఐ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ను ఆకస్మికంగా సందర్శించి భద్రత, నిఘా ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు బ్యాంకు సిబ్బందికి రక్షణ పరమైన సూచనలు భద్రతా ఏర్పాట్లపై సలహాలు అందించారు. ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా వ్యవస్థ ఉద్యోగులు కృషి చేయాలని ప్రజల యొక్క ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగానికి పాల్పడకూడదని సూచించారు. ప్రజలు వారి యొక్క ఆస్తులను ఎంతో నమ్మకంతో బ్యాంకుల్లో దాచుకుంటారని వాటికి సరైన రక్షణ కల్పాదించాల్సిన బాధ్యత బ్యాంక్ అధికారులపై ఉన్నదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకులు పోలీసు అధికారులు తనిఖీ చేసి భద్రత చర్యలు పరిశీలించడం జరుగుతుందని అన్నారు.బ్యాంకులకు బలమైన రక్షణ వలయం ఉండాలి, అత్యాధునికమైన అలారం సిస్టం కలిగిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి, సెక్యూరిటీ సిస్టం సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని ఆదేశించారు. బ్యాంకులో ఎక్కడ కూడా మెగా లోపం ఉండకూడదని కోరారు, నగదు ఆభరణాల తరలింపులో అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. బంగారం నగదు ఇతరత్రాలను కాపాడడంలో, రక్షణ కల్పించడంలో బ్యాంక్ సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. బ్యాంకులకు వచ్చే వినియోగదారులకు సైబర్ మోసాల గురించి అర్థమయ్యేలా వివరించాలని ఏ బ్యాంకు అధికారి కూడా వినియోగదారునికి ఫోన్ చేసి ఆన్లైన్ నందు వివరాలు నమోదు చేయరు అనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని కోరారు.

## ఆన్లైన్లో సబ్సిడీలు ఉన్నాయంటే నమ్మవద్దు అని చివ్వేంల మహేష్ తెలిపారు

**టుడే తెలంగాణ న్యూస్ చివ్వేంల మండలం**



పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధి ఉండ్రుగొండ గ్రామం నందు పోలీసుల ఆధ్వర్యంలో సామాజిక అంశాలు అసాంఘిక చర్యలు ప్రజల భద్రత మొదలు అంశాలపై ప్రజలకు అవగాహన చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఎస్సై లు మహేష్, రత్నం హాజరై మాట్లాడారు. అంతర్జాలం నందు సబ్సిడీలు ఉన్నాయి తక్కువ ధరకు వస్తువులు ఉన్నాయి. బహుమతులు వచ్చాయి అని ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసినా మెసేజ్లు పెట్టిన వాటికి స్పందించవద్దు వాటి వెనక ఆర్థికపరమైన మోసం సైబర్ నేరగాళ్లు ఉంటారని గుర్తించాలి అని తెలిపారు. ప్రజలు చట్టాలను ఉల్లంఘి%శీ%చకుండా చట్టానికి లోబడి నడుచుకోవాలని ఒకరిపై ఒక ద్వేషాలతో భౌతిక దాడులకు పాల్పడవద్దని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్న సమరస్యంగా పరిష్కరించుకోవాలని అధికారులను పెద్ద మనుషులను ఆశ్రయించాలని సూచించారు. యువత ఆదర్శంగా ఉండాలని అలాంటి గొడవలు పెట్టుకోవద్దని బెట్టింగ్ యాప్ ల ద్వారా ఆర్థికంగా నష్టపోకూడదని సూచించారు. ఎలాంటి నేరాలు చిక్కుకున్న భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయం ఉన్నత చదువులు విదేశాలకు వెళ్లే విషయంలో యువతకు అడ్డంకులు ఎదురవుతాయని చట్టం పరిధిలో నడుచుకోవడం మంచిదని సూచించారు


# హైదరాబాద్‌లో మాన్సూన్ సర్వీసులకు బ్రేక్ ఏం జరిగిందంటే




**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** హైడ్రాకు డిజాస్టర్ టీం భారీ షాక్ ఇచ్చింది. (బుధవారం) ఉదయం హైడ్రా కార్యాలయం ముందు హైడ్రా డీఆర్ఎఫ్ బృందాలు మెరుపు ధర్నాకు దిగాయి. జీతాలు తగ్గించారంటూ హైడ్రా తీరుకు నిరసనగా డీఆర్ఎఫ్ బృందాలు ధర్నా చేపట్టాయి. జీతంలో ఐదు వేలు కట్ చేశారని ఆందోళనకు దిగారు. రాత్రి పగలు అన్ని పనులు చేయించుకుని ఇలా చేయడంపై డీఆర్ఎఫ్ టీమ్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. డిజాస్టర్ టీం విధులు బహిష్కరించడంతో మాన్సూన్ సర్వీసులపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో జీహెచ్ఎంసీ అండర్లో ఈవీడీఎంలో డీఆర్ఎఫ్ సిబ్బంది పనిచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హైడ్రాలో డీఆర్ఎఫ్‌లో దాదాపు 1100 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలపై అందరికీ ఒకేలా అందేలారాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకువచ్చింది. ఈ జీవో కారణంగా 5000 రూపాయలు జీతం తగ్గిందంటూ డీఆర్ఎఫ్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో సగానికి పైగా సిబ్బం దికి ఈనెల 5000 రూపాయలు జీతం తగ్గిందంటూ హైడ్రా కార్యాలయం ముందు డీఆర్ఎఫ్ బృం దాలు ఆందోళనకు దిగాయి. ధర్నాపై హైడ్రా ఏ విధంగా స్పందిస్తుందో అనేది తెలియాల్సి ఉంది.

# గోల్డ్ హోల్సేల్ సంస్థలపై ఐటీ రైడ్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 17: నగరంలో ఐటీ సోదాలు కలకలం రేపుతున్నాయి. (బుధవారం) ఉదయం హైదరాబాద్‌లోని క్యాప్స్ గోల్డ్ కంపెనీపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. సికింద్రాబాద్ కళాసిగూడలో క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయంలో ఇన్కమ్ ట్యాక్స్ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి క్యాప్స్ గోల్డ్ కంపెనీ పెద్ద ఎత్తున గోల్డ్‌ను కొనుగోలు చేస్తోంది. బంగారం కొనుగోలు చేసి ఆపై రిటైల్ గోల్డ్ షాప్స్‌కు ఈ కంపెనీ అమ్ముతోంది. ఈ క్రమంలో క్యాప్స్ గోల్డ్ కంపెనీకి హోల్సేల్‌గా ఉన్న సంస్థలపై కూడా ఐటీ సోదాలు జరుపుతోంది. బంజారాహిల్స్‌లో కూడా క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయం ఉండటంతో అక్కడ కూడా ఐటీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఈ సోదాల్లో క్యాప్స్ గోల్డ్ కంపెనీ పెద్ద ఎత్తున ఐటీ చెల్లింపుల్లో అవకతవకులు పాల్పడ్డట్టు ఐటీ గుర్తించింది. క్యాప్స్




గోల్డ్ చైర్మన్ చంద్ర పరమేశ్వర్ ఇంట్లో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. సుమారు 15 బృందాలతో ఏకకాలంలో సోదాలు చేస్తోంది ఐటీ.మరోవైపు వాసవి రియల్ ఎస్టేట్ సంస్థపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వాసవి సంస్థ.. క్యాప్స్ గోల్డ్‌కు అనుబంధంగా ఉన్నట్లు ఐటీ గుర్తించింది. ఈ క్రమంలోనే సోదాలు జరుగుతున్నా యి. వాసవి సంస్థలో డైరెక్టర్‌గా ఉన్న అభిషేక్, సౌమ్య కంపెనీలపై కూడా రైడ్స్ నిర్వహించింది ఐటీ సిబ్బంది. క్యాప్స్ గోల్డ్‌లో కూడా అభిషేక్ ,సౌమ్య డైరెక్టర్‌గా ఉన్నారు. వాసవికి సంబంధించిన 40 కంపెనీలకు సంబంధించిన దానిపై ఆరా తీస్తున్నా రు. వాసవి రియల్ ఎస్టేట్ గ్రూప్స్ పైన ఏకకాల ంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం



**జయశంకర్ భూపాలపల్లి :** మంథనిలో బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు నివాసాన్ని కాంగ్రెస్ నాయకులు ముట్టడించడాన్ని నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. జిల్లాలోని మంథని నియోజక వర్గం కాటారంలో ధర్నా నిర్వహించి మంత్రి శ్రీధర్ బాబు , కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు.బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అధికారం ఉందికదా అని కాంగ్రెస్ నాయకులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యకాండ కొనసాగుతుందని విమర్శించారు. ధర్నాలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని, సబ్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పలిమేల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# నిరుద్యోగులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్దతు హామీలు నెరవేర్చాలని డిమాండ్


**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం యువతకు ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్‌పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేయాలని నిరుద్యోగ యువత చేస్తున్న డిమాండ్ సరైనదే అని ఎమ్మెల్యే తెలిపారు. నిరుద్యోగులకు దారి చూపించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. నిరుద్యోగులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. గ్రూప్-1 అవకతవకలపై ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత కష్టాల్లో ఉన్నారని



ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ సీఎం కేసీఆర్‌ను గద్దె దించడంలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. అమరవీరుల సాక్షిగా నిరుద్యోగులకు అండగా ఉంటానని తెలిపారు. వారి సమస్యలు వినేందుకు తానే వస్తానని వివరించారు. నిరుద్యోగుల నిరసనలకు తన పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. నిరుద్యోగుల పట్ల ఏ సమస్య ఎదురైనా దానిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరగవద్దని సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు.

# డీఎస్సీ అక్రమాలపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్:** 2024లో జరిగిన డీఎస్సీ టీచర్ నియామకాల్లో, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా, విభాగాల్లో జరిగిన అక్రమాలపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది.స్పోర్ట్స్ కోటా కింద జరిగిన నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన, అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్ తరఫున వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం రిక్రూట్‌మెంట్‌పై రీ వెరిఫికేషన్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, 9 నెలలుగా ఈ ప్రక్రియను పూర్తి చేయకపోవడంతో అర్హులైన అభ్యర్థులు మానసికంగా క్షోభను అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఈ రీ వెరిఫికేషన్ ప్రక్రియ ఆలస్యం కావడానికి స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు బాధ్యత వహించాల్సిందిగా పిటిషనర్ తరఫున న్యాయవాది వాదించారు.అయితే, ప్రభుత్వ తరఫున న్యాయవాది మాట్లాడుతూ, స్పోర్ట్స్ అథారిటీ అవసరమైన రీ వెరిఫికేషన్ లిస్టులు ఇవ్వకపోవడం వల్లే ఈ ఆలస్యం జరిగిందని



వివరించారు. స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన అభ్యర్థుల రీ వెరిఫికేషన్ లిస్టును ఇవ్వాలని పలుమార్లు స్పోర్ట్స్ అథారిటీకి లేఖలు రాసినట్లు, స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ తరఫున న్యాయవాది కోర్టులో ఆధారాలను సమర్పించారు. అవసరమైన లిస్టు రాకుండా ఈ ప్రక్రియను కొనసాగించలేమని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.స్పోర్ట్స్ అథారిటీపై కోర్టు ఆగ్రహం ఈ కేసులో స్పోర్ట్స్ అథారిటీ అధికా రులే బాధ్యులని పేర్కొంటూ, హైకోర్టు వారిపై చర్యలు తీసుకో వాలని ఆదేశాలు జారీ చేసింది. నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతున్న కారణంగా, అర్హత ఉన్న అభ్యర్థులు నష్టపో తున్నారని కోర్టు అభిప్రాయపడింది. వాదనలు విన్న న్యాయ తదుపరి విచారణను అక్టోబర్ 15, 2025కి వాయిదా వేశారు.

# సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు హైకోర్టు వారెంట్



**సిరిసిల్ల:** కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు హైకోర్టు వారెంట్ జారీ చేసింది. ఓ కేసు విషయంలో ఇవాళ న్యాయస్థానానికి హాజరుకావాల్సి ఉన్నప్పటికీ.. గైర్హాజరవ్వడమే కాకుండా ఎలాంటి రిప్లై ఇవ్వకపోవడంపై ఆయనకు వారెంట్ ఇష్యూ చేసిందిమిడ్ మానేరులో తన ఇంటిని కోల్పోయినప్పటికీ.. అధికారులు నష్టపరిహారం చెల్లించలేదని రాజన్న సిరిసిల్ల జిల్లా చీర్లవంచ గ్రామానికి చెందిన నిర్వాసితుడు వేల్పుల ఎల్లయ్య గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారించిన హైకోర్టు.. ఎల్లయ్యకు పరిహారం చెల్లించాలని గత జూన్‌లో తీర్పు వెలువరించింది. ఈ మేరకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కానీ ఎల్లయ్యకు ఎలాంటి పరిహారం చెల్లించలేదుఈ నేపథ్యంలో దీనిపై మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. ఇవాళ కోర్టుకు హాజరుకావాలని గతంలోనే నోటీసులు పంపించింది. కానీ ఆ నోటీసులకు సందీప్ కుమార్ ఝా ఎలాంటి నోటీసులు పైగా ఎలాంటి సమాధానం కూడా ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు న్యాయమూర్తి వారెంట్ ఇష్యూ చేసినట్లుగా పిటిషనర్ తరఫున న్యాయవాది వెల్లడించారు.

# తెలంగాణ విమోచన వేడుకల్లో రక్షణమంత్రి జెండా ఆవిష్కరణ

**హైదరాబాద్:** జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్‌నాథ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. సర్దార్? వల్లభాయ్ పటేల్ సమర్థత వల్లే హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసిందన్న రక్షణమంత్రి పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు మోదీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.భారతదేశం లో హైదరాబాద్ సంస్థానం విలీనమైన సెప్టెంబర్ 17ను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినంగా నిర్వహించింది. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న వేడుకలకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పరేడ్ మైదానంలోని అమర జవాన్ల స్మృతి స్థల్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్దార్ వల్లభాయ్ విగ్రహానికి నివాళు లు అర్పించారు. భద్రతా బలగాల గౌరవవందనం స్వీకరించారు.నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారన్న రాజ్‌నాథ్‌సింగ్ వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారని గుర్తుచేశారు. పటేల్ సమర్థత వల్లే హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసిందని తెలిపారు. ఆపరేషన్ పోలోతో



సర్దార్ పటేల్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించారన్న రాజ్‌నాథ్, పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు మోదీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.నిజాం మెడలు వంచి స్వాతంత్ర్యాన్ని సిద్ధించారు : ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందన్న మరో కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్ తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని పేర్కొన్నారు.తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిన సెప్టెంబర్ 17న ఎందుకు జాతీయ జెండా ఎగరవేయడం లేదో చెప్పాలని మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్?ఎస్ పేర్లు మార్చి వేడుకలు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు.అమిత్ షా చొరవ వల్లే కేంద్రం తెలంగాణ విమోచన వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందన్న కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, ఒక వర్గాన్ని సంతృప్తి పరిచేందుకు రాష్ట్ర పాలకులు అధికారికంగా వేడుకల్ని నిర్వహించడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక గల్లీ గల్లీలో జాతీయ జెండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు.ప్రసంగాల అనంతరం పరేడ్ మైదానంలో కేంద్ర సాంస్కృతిక శాఖ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను రాజ్‌నాథ్ తిలకించారు. అంతకుముందు విమోచన దినోత్సవంలో భాగంగా ప్రదర్శించిన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలైన బతుకమ్మ, బోనాలు, కోలాటం, మహిళల డప్పు నృత్యాలు, కొమ్ము కోయ, గుస్సాడి, థింసా నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖమంత్రి రాజ్ నాథ్ సింగ్?తో పాటు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. పరేడ్ మైదానంలో విమోచన దినోత్సవం కార్యక్రమం అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పికెట్ పార్క్‌లో ఏర్పాటు చేసిన వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

# ప్రోటోకాల్ పాటించరాఅధికారుల పై బీఆర్ఎస్ నాయకుల ధ్వజం



**బోడుప్పల్, సెప్టెంబర్17 :** బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ తొలి మేయర్ సామల బుచ్చిరెడ్డి, స్థానిక తాజా మాజీ బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు కమిషనర్ శైలజను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో అధికారులు పనిచేయడం తగదని, నాలుగు సంవత్సరాలు మేయర్‌గా విధులు నిర్వహించిన సామల బుచ్చిరెడ్డికి అధికారికంగా నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల కనీస వివరాలను తెలుపడం లేదని ధ్వజమెత్తారు. నాలుగు నెలలు మేయర్ విధులు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమని సంజీవరెడ్డి నిలదీశారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి, ఇతర పార్టీకి చెందిన ఎంపీకి కూడా ప్రాధాన్యత దక్కడం లేదని ఆరోపించారు.అక్రమ నిర్మాణాలు, భూ ఆక్రమణలు పట్టించుకోరా %బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యమేంటని సంజీవరెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఇందులో అధికారులకు వాటా ఉందా.. ? లేకుంటే ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నా అధికారులు ఎందుకు మిన్నకుంటున్నారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు రాంచంద్రారెడ్డి, చక్రపాణీగౌడ్, రవిగౌడ్,యాదగిరి, ఉప్పరివిజయ్, మనోహర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, అలీం, శత్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# రూ.200 కోట్లు కరెంటాఫీసులో కరప్షన్ కింగ్ ఏసీబీ చరిత్రలో ఇదే ఆల్‌టైమ్ రికార్డ్

వీడు మామూలోడు కాదు, మాయలోడు. పేరు అంబేద్కర్, వృత్తి ప్రభుత్వ కొలువు, సైడ్ ప్రొఫెషన్ మాత్రం లంచం మింగడం.. విద్యుత్‌శాఖ %ూణజు% అంబేద్కర్ అవినీతి లీలలు అన్నీ ఇన్నీ కావు.. ఎన్నో.. ఎన్నెన్నో.. నిన్న 11 ప్రాంతాల్లో సోదాలు చేసి అంబేద్కర్‌ను అరెస్టు చేసింది ఏసీబీ. అతడే ఇవాళ న్యూస్‌పేపర్లలో హెడ్‌లైన్ వార్తయ్యాడు. విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఈ అవినీతి చక్రవర్తి అక్రమాస్తులు 200 కోట్లకు పైమాటే. శేర్లింగంపల్లిలో ఒక ఫ్లాట్, గచ్చిబౌలిలో ఐదు ఫ్లోర్ల బిల్డింగ్, 10 ఎకరాల్లో కెమికల్ కంపెనీ, 6 రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు.. అంబేద్కర్ అక్రమాస్తుల చిట్టా చాలా పెద్దదే ఉంది.ఇవాళ రిలీజ్ చేసిన రిమాండ్ రిపోర్టులో అంబేద్కర్ అంతులేని అవినీతి చరిత్రను బైటపెట్టింది ఏసీబీ. గతంలో జిహెచ్ఎంసీలో ఏఈగా చేశారు. డిస్కమ్‌లో, పటాన్‌చెరు, కెపిహెచ్‌బీ, గచ్చిబౌలిలో కూడా




పనిచేశారు. ఎక్కడ చార్జ్ తీసుకున్న ప్రతీసారీ రీచార్జ్ అయ్యేవాడు. డ్యూటీ ఎక్కితే చాలు పైసావసూలే. మిస్టర్ అంబేద్కర్%ౌ% కింగ్ ఆఫ్ కరప్షన్ ఎలా అయ్యాడో క్లియర్‌గా చెబుతోంది అతడి రిమాండ్ రిపోర్ట్.బినామీ సతీష్ ఇంట్లో రూ. 2.58 కోట్లు సీజ్ చేశారు. ఒకేసారి ఇంత మొత్తంలో డబ్బు దొరకటం ఏసీబీ చరిత్రలోనే ఫస్ట్‌టైమ్. ప్రభుత్వ అధికారిగా ఉంటూనే కెమికల్ ఫ్యాక్టరీ పెట్టే స్థాయికి ఎదిగారంటే అంబేద్కర్ చేతివాటం ఎంతో అర్థం చేసుకోవచ్చు.ప్రభుత్వ అధికారిగా ఉంటూ ప్రైవేట్ కంపెనీలు పెట్టడం, ఊరూరా బినామీల్ని ఏర్పాటు చేసుకుని, వాళ్ల ద్వారా కథ నడిపించడం.. ఇలా రెచ్చిపోయిన అంబేద్కర్ సారు.. అసలు కంటే కొసరుకే ప్రయారిటీలిచ్చి, వందలకోట్లకు పడగలెత్తాడు. ఆ కథ కాస్తా అడ్డం తిరిగి, ఏసీబీకి చిక్కి ఇప్పుడు ఊచలు లెక్క బెడుతున్నాడు. ఏసీబీ కోర్టులో అంబేద్కర్ ను ప్రవేశపెట్టగా.. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కాగా.. దర్యాప్తులో మున్ముందు మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

TO-DAY TELANGANA తెలంగాణ

# పాట్నా హైకోర్టు ఆదేశం మోదీ తల్లి వీడియో తొలగించాలని కాంగ్రెస్‌కు ఆదేశం

**బీహార్ :** ఇటీవల బీహార్ లో రాజకీయాలు మరింత హాట్ హాట్‌గా మారాయి. కాంగ్రెస్ పార్టీ బిహార్ యూనిట్ ఒక ఏఐ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఆ వీడియోలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి హీరాబెన్ మోదీ కనిపించారు. అది డీప్‌ఫేక్ వీడియో కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పాట్నా హైకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ ఆ వీడియోను తక్షణమే అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల నుంచి తొలగించాలని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పీబీ బజంతరి ఈ మేరకు ప్రకటించారు. ఈ ఏఐ వీడియో బిహార్ కాంగ్రెస్ యూనిట్ అధికారిక సోషల్ మీడియా ఖాతా నుంచి షేర్ అయ్యింది. వీడియో చూసినవారు వెంటనే స్పందించారు. ప్రధానమంత్రిని తల్లిని అలా చూపించడం అనాగరికం అంటూ బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. కోర్టు ఎందుకు జోక్యం చేసుకుంది? ఈ ఏఐ వీడియో విషయంలో బీజేపీ ఢిల్లీ ఎన్నికల సెల్ కన్వీనర్ సంకేత్ గుప్తా ఫిర్యాదు చేశారు. ఆ వీడియో



ప్రధాని మోదీ, ఆయన తల్లి గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీని ఆధారంగా బీహార్ పోలీసులు కాంగ్రెస్ నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌లో భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 18(2), 336(3), 336(4), 340(2), 352, 356(2), 61(2)లను ఉదహరించారు. పాట్నా హైకోర్టు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ నుంచి ఈ వీడియోను వెంటనే తొలగించాలని ఆదేశించింది. కాంగ్రెస్ ఏం చెబుతోంది? కాంగ్రెస్ పార్టీ మాత్రం తాము ప్రధాని మోదీ, ఆయన తల్లినో అగౌరవపరచలేదని స్పష్టం చేసింది. ఈ వీడియో విషయంలో పార్టీ అంతర్గతంగా ఒక దర్యాప్తు కూడా ప్రారంభించినట్టు గత వారం ప్రకటించింది. ఈ వీడియోను ఎవరు షేర్ చేశారు, దీని వెనుక ఉద్దేశం ఏంటని తెలుసుకున్న తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పార్టీలోని సీనియర్ నాయకులు వెల్లడించారు.

# అణు బెదిరింపులకు భారత్ భయపడదు: ప్రధాని మోదీ

**భోపాల్, సెప్టెంబర్ 17:** వికసిత్ భారత్‌కు.. మహిళలు, యువత, పేదలు, రైతులు నాలుగు స్తంభాలని ప్రధాని మోదీ అభివర్ణించారు. 140 కోట్ల మంది భారతీయులతో వికసిత్ భారత్ కోసం సంకల్పం చేశామన్నారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తల్లులు, సోదరిమణులకు అంకితం చేసినట్లు ప్రకటించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. దేశంలోని కోట్లాది మంది తల్లుల ఆశీర్వాదం ఉంటే తాను ఏదైనా సాధిస్తానని స్పష్టం చేశారు. కోటాను కోట్ల తల్లులు తనకు ఎన్నో సార్లు ఆశీస్సులు అందించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఇంట్లో తల్లి బాగుంటే.. ఇళ్లన్నీ బాగుంటాయని తెలిపారు సెప్టెంబర్ 17వ తేదీన నిజాం పాలన నుంచి హైదరాబాద్‌కు విమోచనం కలిగిందని చెప్పారు. తద్వారా నిజాం



అకృత్యాల నుంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కలిగిందన్నారు. ఆ క్రమంలో హైదరాబాద్ విమోచనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అణు బెదిరింపులకు భారత్ భయపడదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పామన్నారు. ఆపరేషన్ సిందూర్ హీరోలపై ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని గుర్తు చేసుకున్నారు. తాము బతికేది దేశం కోసమని ఆయన స్పష్టం చేశారు. బుధవారం మధ్యప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. విశాఖపట్నంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలపై బీజేపీ నేతల మేధోమథనం

**చెన్నై:** వచ్చే యేడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, కూటమిలో కొత్త పార్టీల చేరిక తదితర అంశాలపై మంగళవారం జరిగిన బీజేపీచింతనా సమావేశంలో పార్టీ నేతలు సమీక్ష జరిపారు. మహాబలిపురం సమీపంలోని ఓ హాలులో ఏర్పాటైన ఈ సమావేశానికి బీజేపీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పీఎల్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, మాజీ అధ్యక్షుడు అన్నామలై, కేంద్రమంత్రి ఎల్.మురుగన్, రాష్ట్ర ఇన్‌చార్జులు అరవింద్ మేనన్, డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, పొన్ రాధాకృష్ణన్, డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, హెచ్.రాజా, వ్యవస్థాపక కార్యదర్శి కేశవ వినాయకన్, కరు నాగరాజన్, పార్టీ జిల్లా శాఖల కార్యదర్శులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, కూటమిలో సమస్యలపై నేతలు సమగ్రంగా చర్చించారు. కూటమి బలోపేతానికి నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఉదయం పది గంటలకు




ప్రారంభమైన ఈ సమావేశం సాయంత్రం ఆరుగంటల దాకా సాగింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని, రాష్ట్రంలో డీఎంకే అవినీతి, అక్రమాలపై, ఆ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలను ముద్రించి ఇంటింటా ప్రచారం చేయాలని సీనియర్ నేతలు జిల్లా నేతలకు సూచించారు. అక్టోబర్ నుంచి నయినార్ ప్రచారం.. ఈ సమావేశంలో పాల్గొన్న అన్నామలై మాట్లాడుతూ.. అక్టోబర్ మొదటి వారం నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్ర ‍న్ రాష్ట్రంలో పర్యటిస్తారని ప్రకటించారు. ఈ ప్రచార పర్యటనలో కీలకమైన ప్రాంతాల్లో బహిరంగ సభలు కూడా ఏర్పాటు చేస్తామ న్నారు. ఈ పర్యటనకు పార్టీ స్థానిక నాయకులు మద్దతు నివ్వాలని, జనసమీకరణకు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్యాంగ్‌స్టర్ చోటారాజన్ బెయిలు రద్దు సుప్రీం సంచలన తీర్పు


**న్యూఢిల్లీ:** గ్యాంగ్‌స్టర్ చోటారాజన్‌కు 2001 జయశెట్టి హత్య కేసులో ముంబై హైకోర్టు ఇచ్చిన బెయిలును సుప్రీంకోర్టు బుధవారంనాడు రద్దు చేస్తూ కీలక తీర్పు చెప్పింది. హోటల్ వ్యాపారి జయశెట్టి హత్యకు సంబంధించిన కేసులో గత ఏడాది మేలో ప్రత్యేక కోర్టు చోటా రాజన్‌ను దోషిగా నిర్ధారించింది. జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పును ముంబై హైకోర్టులో చోటారాజన్ సవాలు చేశారు. 2024 అక్టోబర్ 23న ముంబై హైకోర్టు చోటారాజన్ విధించిన శిక్షను సస్పెండ్ చేస్తూ బెయిలు మంజూరు చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని సీబీఐ సుప్రీం కోర్టులో సవాలు చేసిందిన్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన డివిజన్ బెంచ్ దీనిపై విచారణ జరిపింది. 'చోటారాజన్ నాలుగు కేసుల్లో దోషిగా ఉన్నప్పుడు అలాంటి వ్యక్తికి విధించిన జైలుశిక్షను ఏ విధంగా రద్దు చేస్తారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. హైకోర్టు ఉత్తర్వును రద్దు చేసింది. డిఫెన్స్ వాదనలను తోసిపుచ్చిన సుప్రీంచో



టారాజన్‌పై ఉన్న 71 కేసుల్లో 47 కేసుల్లో సీబీఐ దగ్గర ఎలాంటి సాక్ష్యాలు లేవని రాజన్ తరఫు న్యాయవాది వాదించారు. అయితే ఆయన వాదనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఇతర కేసుల్లో ఇప్పటికే జీవిత ఖైదు పడినందున తిరిగి అతను లొం గిపోవాల్సిన అవసరం లేదని పేర్కొంది. హత్యకు ముందు బెదిరి ంపులుప్రాసిక్యూషన్ వాదన ప్రకారం, దక్షిణ ముంబైలోని గోల్డెన్ క్రౌన్ హోటల్ యజమాని జయశెట్టికి చోటారాజన్ ముఠా నుం చి బలవంతపు వసూళ్ల బెదిరింపులు వచ్చాయి. శెట్టికి పోలీసు రక్షణ కల్పించినప్పటికీ అతని హత్యకు రెండు నెలల ముందు భద్రతను ఉపసంహరించారు. రూ.50,000 ఇవ్వాలన్న చోటా రాజన్ గ్యాంగ్ డిమాండ్‌ను కాదన్నందుకు 2001 మే 4న జయ శెట్టిని అతని కార్యాలయం వెలుపల ఇద్దరు ముఠా సభ్యులు కాల్చిచంపారు. 2024 మేలో ముంబైలోని ప్రత్యేక ఎంసీఓసీఏ చోటారాజన్ కుజీవితఖైదు, రూ.1,00,000జరిమానా విధించింది.

# మీరు ఎంతో మందికి స్ఫూర్తి ప్రధాని మోదీకి ఇటలీ పీఎమ్ బర్త్ డే విషెస్

భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టిన రోజును పురస్కరించుకుని పలు దేశాల అధినేతలు, ప్రధాన మంత్రులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మోదీకి ఫోన్ చేసి మరీ విషెస్ చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనీ కూడా ప్రధాని మోదీకి సోషల్ మీడియా ద్వారా విషెస్ చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వాన్ని, ఆయన దార్శనికతను ప్రశంసించారు 'భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి 75వ పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన బలం, దృఢ సంకల్పం, లక్షలాది మందిని నడిపించే సామర్థ్యం స్ఫూర్తిదాయకం. భారతదేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడానికి, మన ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆయనకు ఆరోగ్యం, శక్తి కలగాలని కోరుకుంటున్నాను' అంటూ జార్జియా మెలోనీ ట్వీట్ చేశారు ఈ సందర్భంగా ప్రధాని మోదీతో కలిసి తీసుకున్న ఫొటోను పంచుకున్నారు. ప్రధాని



మోదీతో కలిసి గతంలో తీసుకున్న సెల్ఫీ ఫొటోను జార్జియా మెలోనీ జత చేశారు ప్రధాని మోదీని 'స్నేహితుడు' అనిపుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన బలం, దృఢ సంకల్పం, అభివర్ధిస్తూ, ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ కూడా బర్త్‌డే విషెస్ చెప్పారు. భారతదేశంతో బలమైన బంధాన్ని పంచుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. అలాగే న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ కూడా సోషల్ మీడియా ద్వారా మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కొందరిని జైలుకు పంపితేనే పంట వ్యర్థాల దహనంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్ట వుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు



చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ కోర్టుకు తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చిన అధికారులు తమకు చెప్పినట్టు రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో సీజేఐ అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనం అన్నం పెడుతున్నారు. అలాగని పర్యావారణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపై కూడా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

## పోలీస్ అధికారిని చుట్టుముట్టి న్యాయవాదులు దాడి

**లక్నో:** కోర్టు విచారణకు హాజరైన ఒక పోలీస్ అధికారిని న్యాయవాదులు చుట్టుముట్టారు. ఆయనపై పంచులిచ్చి కొట్టారు. ఆ పోలీస్ అధికారితోపాటు ఆయన వెంట ఉన్న కానిస్టేబుల్ కూడా లాయర్ల దాడిలో గాయపడ్డాడు. వారిద్దరూ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ సంఘటన జరిగింది. బరగావ్



పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భూ వివాదంలో ఒక న్యాయవాదితో సహా రెండు వర్గాలపై 37 ఏళ్ల ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతి చలాన్లు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆ పోలీస్ అధికారి తన పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు దాడి చేసినట్లు ఆ లాయర్ ఆరోపించాడు. కాగా, మంగళవారం కోర్టు విచారణ కోసం ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతి కానిస్టేబుల్ రాణా ప్రసాద్‌తో కలిసి వారణాసి కోర్టుకు హాజరయ్యారు. అయితే న్యాయవాదిపై దాడి చేసిన ఆయనపై ప్రతీకారం కోసం కొందరు న్యాయవాదులు గుంపుగా వేచి ఉన్నారు. జిల్లా మేజిస్ట్రేట్ పోర్టికో సమీపంలో పోలీస్ అధికారి మిథిలేష్ ప్రజాపతిని చుట్టుముట్టి కొట్టారు. పారిపోతున్న ఆయన వెంటపడి పంచులిచ్చారు. మరోవైపు స్పృహ కోల్పోయిన ఆ ఎస్ఐను ఒక కార్యాలయంలోకి న్యాయవాదులు ఈడ్చుకెళ్లారు. అక్కడ తిరిగి దాడి కొనసాగించారు. కొంతసేపు బంధించారు. కోర్టులోని మిగతా పోలీసులు జోక్యం చేసుకుని ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతిని కాపాడి అక్కడి నుంచి తీసుకెళ్లారు. న్యాయవాదుల గుంపు దాడిలో ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతితో పాటు ఆయన వెంట ఉన్న కానిస్టేబుల్ రాణా ప్రసాద్ కూడా గాయపడ్డాడు. వారిద్దరిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతికి 16 కుట్లు పడటంతోపాటు అంతర్గతంగా గాయాలయ్యాయి. ఆయన ఫిర్యాదుపై పది మంది న్యాయవాదులతో పాటు గుర్తు తెలియని సుమారు 60 మంది లాయర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే పోలీస్ అధికారిపై న్యాయవాదులు గుంపుగా చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## 12 ఏళ్ల బాలిక రేప్ కేసు నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష

**సోన్‌భద్ర:** ఉత్తరప్రదేశ్ లో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి స్థానిక కోర్టు ఇవాళ 20 ఏళ్ల జైలుశిక్ష విధించింది. అత్యాచారం చేసిన తర్వాత ఆ బాలికకు అబార్షన్ పిల్స్ ఇచ్చినట్లు నిందితునిపై ఆరోపణలు ఉన్నాయి. సోన్‌భద్రకు చెందిన అదనపు సెషన్స్ జడ్జి, పోక్సో స్పెషల్ జడ్జి అమిత్ వీర్ సింగ్ ఈ తీర్పును ఇచ్చారు. నిందితుడి రమేశ్‌పై 50 వేల జరిమానా కూడా



విధించాడు. 2021లో జుగేల్ ఏరియా నుంచి అమ్మాయిని తీసుకెళ్లిన నిందితుడు ఆమె పెళ్లి చేస్తానని తండ్రికి హామీ ఇచ్చినట్లు గవర్నమెంట్ లాయర్ దినేశ్ ప్రసాద్ అగ్రహరి కోర్టుకు తెలిపారు. బాధిత బాలిక తండ్రికి అయిదుగురు కూతుళ్లు ఉన్నారు. అయితే చిన్న అమ్మాయిని ఆ వ్యక్తి తండ్రికి అప్పగించాడన్నారు. నిందితుడు రమేశ్ ఆ అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆమె ప్రెగ్నెంట్ అయిన తర్వాత .. అబార్షన్ మందులు ఇచ్చినట్లు ప్రాసిక్యూషన్ తన వాదనల్లో పేర్కొన్నది. ఒకవేళ ఈ విషయాన్ని బయటకు చెబితే, చంపేస్తానని బెదిరించినట్లు కూడా తెలుస్తోంది. ఆ అమ్మాయిని చిన్నాన ఇంట్లో విడిచి వెళ్లిన తర్వాత నిందితుడి దుశ్చర్యలు బయటకు వచ్చాయి. అమ్మాయి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2021, మార్చి 17వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసులు వాదోపవాదాలు విన్న తర్వాత.. నిందితుడు రమేశ్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష, ఫైన్ విధించారు.

## ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**ముంబై:** రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా ప్రమాదాలకు గురైె ఇద్దరు యువకులు మరణించారు. ఈ నేపథ్యంలో పాలకుల నిర్లక్ష్యంపై జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతలకు దండలు వేసి నిరసన తెలిపారు. బీజేపీ పాలిత మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగింది. పాల్ఘడ్‌కు చెందిన 19 ఏళ్ల హేమంత్ కుమార్ వాడా-భివాండి హైవేపై స్కూటర్‌పై వెళు



తున్నాడు. రోడ్డుపై గుంతల వల్ల ట్రాలీని ఢీకొట్టి జారి రోడ్డుపై పడ్డాడు. వసూరిలోని బ్లూ స్టార్ కంపెనీలో పని తర్వాత ఇంటికి తిరిగి వెళ్తూ ఈ మరణించాడు. కాగా, నాగ్‌పూర్‌కు చెందిన 19 ఏళ్ల మహేంద్ర ఫాటింగ్ బైక్‌పై వెళ్తూ రోడ్డు మధ్యలో ఉన్న నీటి గుంతలో జారిపడ్డాడు. తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే చనిపోయాడు. వ్యక్తం చేశారు. మరోవైపు మహారాష్ట్రలోని రోడ్లు గుంతలమయంగా మారడంపై జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నదని, తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. పాలకుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. రోడ్లపై నీటితో నిండిన గుంతలకు పూల దండలు వేసి నిరసన తెలిపారు.

TO-DAY TELANGANA

# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖాజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి.అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగిం చాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా



మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వం లోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించుకుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగల

# రెండేళ్ల హింసపై ఇప్పుడా కన్నీళ్లు



మణిపూర్‌లో రెండేళ్ల క్రితం 2023 మే 23న మెయితీలు, కుకీ జో తెగల మధ్య రగిలిన హింసాకాండలో 250 మంది ప్రాణాలు కోల్పోయారు. 60,000 మంది కట్టుబట్టలతో ఇళ్లు విడిచిపెట్టి పోయారు. బలవంతంగా తాత్కాలిక శిబిరాలకు తరలి తలదాచుకోవలసి వచ్చింది. ఇంత దారుణంగా రావణ కాష్ఠంలా ఇప్పటికీ రగులుతున్న మణిపూర్‌లో తొలిసారి ప్రధాని మోడీ శనివారం (13.9.2025) నాడు పర్యటించారు. అక్కడ ఉన్న ఐదు గంటల సమయంలో కుకీ జో తెగ నాడీ కేంద్రమైన రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌కు 65 కిమీ దూరంలో ఉన్న జిల్లా పట్టణం చురాచాంద్‌పూర్‌ను సందర్శించారు. హింసాకాండ గురించి ప్రత్యక్షంగా ఎలాంటి ప్రస్తావన తీసుకు రాకుండా శాంతి పునరుద్ధరణకు చర్చలు సరైన దిశలో సాగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీకు అండగా ఉన్నాయని, మరేం భయపడవద్దని ధైర్యం చెప్పారు. బహుశా తన ఆశీస్సులతో కేంద్ర హోం మంత్రిత్వశాఖ నేతృత్వంలో శాంతి ప్రయత్నాలు జరుగుతున్నా యన్న సందేశం అందజేయా లన్నదే తన సంకల్పం. ఇంఫాల్ లోని చారిత్రక కంగ్లా ఫోర్ట్ వద్ద ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఆమోద యోగ్యమైన పరిష్కారా నికి, జాతుల మధ్య సంఘర్షణ నివారణకు చర్చలొక్కటే సరైన మార్గమని హితబోధ చేశారు. ఈ సందర్భంగా రూ. 7300 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, మరో రూ. 1200 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేసి ఈ విధంగా ఒకే రోజు ఇన్ని జరగడం నభూన్నతో నభవిష్యతి అనిపించేరు. ఈ ఆర్భాటాలతో ప్రజలు కోరుకునే శాంతి లభిస్తుందా అయితే అక్కడ పరిస్థితులు అంత సులభంగా లేవు. 2023లో ఇంఫాల్ వ్యాలీలో హింస చెలరేగిన దగ్గరనుంచి ఇంతవరకు 10 మంది కుకీ జో ఎంఎల్‌ఎలు అక్కడ అడుగుపెట్టలేదు. వారంతా ప్రధానిని కలిసి కేంద్రపాలిత ప్రాంతం రీతిలో ప్రత్యేక పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని తమ డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తూ మెమోరాండం సమర్పించారు. ఆ మెమోరాండంపై పది మంది ఎంఎల్‌ఎలు సంతకాలు చేశారు. వీరిలో బిజెపికి చెందినవారు కూడా ఉన్నారు. కుకీ జో సామాజిక వర్గానికి మాత్రమే ప్రత్యేక అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్లనే రెండు జాతుల ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్ సంక్షోభానికి పరిష్కారం లభిస్తుందని వాళ్లు మెమోరాండంలో పేర్కొనడం గమనార్హం. ఇది సంక్షోభం పరిష్కరించే దిశలో చర్చలు సాగించే కుకీ జో వర్గం సుముఖంగా లేనట్టు స్పష్టమవుతోంది. అయితే చురాచంద్‌పూర్‌లో ప్రధాని మోడీ అక్కడి ప్రజలను ఉద్దేశించి మాట్లాడినప్పుడు స్థానిక ప్రభుత్వ పాలనా వ్యవస్థలను మరింత పటిష్టం చేయవలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దీని అర్థం రాజ్యాంగం ఆర్టికల్ 371సి ప్రకారం స్వయం ప్రతిపత్తి మండళ్లుగా స్థానిక పాలనా వ్యవస్థలు పనిచేయాలన్నదే తప్ప అస్సాం రీతిలో ఆరో షెడ్యూల్ కింద పనిచేయడం కాదని తెలుస్తోంది. కానీ ఈ స్వయం ప్రతిపత్తి మండళ్లు ఆరో షెడ్యూల్ కింద ఉన్న స్వయం ప్రతిపత్తి మండళు లా స్వేచ్ఛగా, పారదర్శకంగా కాకుండా దాదాపు రాష్ట్రప్రభుత్వ నియంత్రణలోనే పనిచేయవలసి వస్తుంది. ఇక్కడ ఒక సమస్య ఎదురవుతోంది. మెయితీలు మణిపూర్‌ను ముక్కలు చేయడానికి అనుమతించే మానసిక స్థితిలో లేరు. రాష్ట్రాన్ని విభజించడానికి చేసే ఏ ప్రయత్నాన్ని అయినా గట్టిగా ఎదిరిస్తారు. ఈ నేపథ్యంలో పరిష్కారం ఏమిటి గతం మాదిరిగా మెయితీలు, కుకీలు కలసిమెలిసి జీవిస్తారా రాష్ట్రంలో అంతర్గతంగా నిర్వాసితులైన ప్రజలు ఎక్కడైతే తమ ఇళ్లను కోల్పోయారో అక్కడకు తిరిగి వచ్చేలా వారి కోరిక నెరవేరినప్పుడే ఈ సమస్యకు జవాబు దొరుకుతుంది. అంటే ఇంఫాల్ వ్యాలీలో ధ్వంసమైన తమ ఇళ్లకు కుకీలు తిరిగి రాగలిగినప్పుడు, అలాగే చురాచాంద్‌పూర్‌లో కానీ, మరెక్కడైనా కానీ భస్మమైన తమ ఇళ్లకు మెయితీలు తిరిగి వచ్చినప్పుడు ఈ సంక్షోభానికి పరిష్కారం లభిస్తుంది. కానీ ఇది చాలా క్లిష్టతరమైన సాహసం. ప్రభుత్వం తన ప్రయత్నాల్లో భాగంగా నిర్వాసితుల కోసం కొన్ని ఇళ్లను నిర్మించింది. కానీ చాలా మంది ఆ ఇళ్లల్లోకి తరలి రావడానికి ఇష్టపడటం లేదు. పునరావాస శిబిరాల్లో నిర్వాసితుల జీవన పరిస్థితులు చాలా ఘోరంగా ఉంటున్నాయి. ప్రభుత్వం అందించిన సాయంతో ఒక్కో వ్యక్తి కేవలం రూ. 80 తో తమ జీవనాన్ని సరిపెట్టుకోవలసి వస్తోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రజాదరణ పొందే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఇంఫాల్‌లో నిరంతరం చర్చ సాగుతోంది. ఎందుకంటే ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్రపతి పాలన విధించినప్పటికీ, రాష్ట్ర అసెంబ్లీ మాత్రం రద్దు కాకుండా నిద్రావస్థలోనే ఉంటోంది.ప్రస్తుత అసెంబ్లీ పాలనా గడువు 2027 ప్రారంభం వరకు ఉంది. ఏదెలాగున్నా ఇక్కడ ఎదురయ్యే ప్రశ్న ప్రజాదరణ ప్రభుత్వం ఏర్పడితే ఎన్నికయ్యే కుకీ జో కమ్యూనిటీనుంచి ప్రాతినిధ్యం తప్పనిసరిగా లభిస్తుంది. ఇప్పటికే ఎన్నికైన 10 మంది శాసన సభ్యులున్నారు. ఇప్పుడు కుకీ జో కమ్యూనిటీ గ్రూపులు ఏ ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ నుంచి దూరంగా ఈ పది మంది ఎంఎల్‌ఎలు ఉండేలా నిషేధాన్ని కట్టడి చేశాయి. ఈ వాస్తవాలను గమనించి ఈ పది మంది ఎమ్ఎల్ఎలు కుకీ జో ప్రజలకోసం కేంద్ర పాలిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రధాని మోడీకి మెమోరాండం సమర్పించారు. దీన్ని బట్టి భవిష్యత్తులో ఏర్పాటయ్యే ఎలాంటి కొత్త ప్రభుత్వం లోనూ భాగస్వాములు కావడానికి వారు ఇష్టపడడం లేదని స్పష్టమవుతోంది. ప్రస్తుతం మెయితీ గ్రూపులు మౌనంగా ఉంటున్నారు. ఈ ప్రశాంతత కొత్తగా ఏదైన ప్రభుత్వం ఏర్పాటైతే తుపానుగా చెలరేగక తప్పదు. ఐక్య మణిపూర్‌కు భిన్నంగా కొండ ప్రాంతాలను గుర్తించేలా అస్తిత్వం కోసం ఆందోళన ఎదురుకాక

# వలసదారులకు నో ఎంట్రీ

అభివృద్ధి చెందిన, అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థలు నెలకొని ఉన్న కొన్ని దేశాలు ప్రస్తుతం అలజడులకు లోనవుతున్నాయి. అక్రమంగానో, సక్రమంగానో తమ దేశాల్లోకి ప్రవేశించి, తిష్ఠవేసుకుని కూర్చున్న వలసదారులవల్ల తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అడుగంటడమే కాకుండా, శాంతిభద్రతల సమస్య తలెత్తుతోందని, తమ జాతీయ, సాంస్కృతిక విలువలు తరిగిపోతున్నాయని ఆయా దేశస్థులు సాగిస్తున్న ఆందోళనలు అర్థం చేసుకోదగినవే. ప్రపంచ దేశాలకు పెద్దన్నగా వ్యవహరించే అమెరికాలో స్వయంగా అధ్యక్షుడే వలసలకు వ్యతిరేకంగా ఉక్కుపాదం మోపుతున్నారు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' నినాదంతో ఉద్యోగ, వ్యాపార విషయాల్లో అమెరికన్లకే పెద్దపీట వేస్తూ వలసదారులపై కఠినమైన ఆంక్షలు విధించడం మొదలుపెట్టారు. పదవిలోకి వచ్చీరాగానే అక్రమంగా తమ దేశంలో తిష్ఠవేసుకు కూర్చున్న అక్రమ వలసదారుల్ని సైనిక విమానాల్లో వెనక్కు పంపేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇప్పుడు విదేశీయుల రాకపైనా కఠినమైన ఆంక్షలు మోపుతున్నారు. తద్వారా అన్ని రంగాల్లో అమెరికన్లకే పెద్దపీట వేయాలన్నది ఆయన ఆకాంక్ష.ఇతర దేశాలనుంచి వచ్చి తమ దేశంలో చట్టబద్ధంగా ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్నవారి వల్ల స్వదేశీయులకు ఉపాధి కరవవుతోందన్నది ఆయన ఆక్రోశం. ఇప్పుడు ఆయన ఆలోచనలను అందిపుచ్చుకున్న అమెరికన్లు కూడా వలసలపై నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వైఖరి చట్టబద్ధంగా అగ్రరాజ్యంలో నివసిస్తున్న ఇతర దేశీయులకు ప్రాణసంకటంగా మారింది. అడపాదడపా వారిపై దాడులు జరుపుతున్న కొందరు దుండగులు అమెరికాను వదిలివెళ్లకపోతే ఇలాంటి దాడులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇదే తరహాలో బ్రిటన్, ఆస్ట్రేలియా, ఐర్లండ్ వంటి దేశాల్లోనూ ప్రజాఉద్యమాలు మొదలయ్యాయి. ఆస్ట్రేలియాలో 'మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా' అని నినదిస్తూ అనేక నగరాల్లో వలసలకు వ్యతిరేకంగా ర్యాలీలు జరుగుతున్నాయి. తాజాగా బ్రిటన్ లోనూ ఈ ధోరణి మొదలైంది. రెండు రోజుల క్రితం 'యునైట్ ది కింగ్డమ్' అంటూ బ్రిటన్ వాసులు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి, అక్రమ వలసలను తెగనాడుతూ చేసిన ప్రదర్శన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. సుమారు లక్షన్నరమంది నిర్వహించిన ఈ ర్యాలీ లండన్ చరిత్రలోనే కనీవినీ ఎరుగనిదిగా చెబుతున్నారు. గడచిన పదేళ్లలో బ్రిటన్‌కు వలసలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయన్నది




వాస్తవం.రెండేళ్ల క్రితం తొమ్మిది లక్షలమంది బ్రిటన్‌కు వలసవస్తే, గత ఏడాది ఈ సంఖ్య ఏడు లక్షలుగా ఉంది. ఈ విషయం గమనించిన తాజా ప్రధాని కీర్ స్టార్మర్ ఇటీవలే వలస విధానాలను కఠినతరం చేస్తూ విధానపరమైన నిర్ణయం తీసుకున్నారు. వీటివల్ల రానున్న నాలుగేళ్లలో వలసలు బాగా తగ్గుతాయని ఆయన చెబుతున్నా, ప్రస్తుత పరిస్థితి మాత్రం ఆశాజనకంగా లేదు. ముఖ్యంగా సముద్రమార్గంలో పడవల్లో తరలివస్తున్న అక్రమ వలసదారులు ప్రభుత్వానికి తలనొప్పిగా పరిణమిస్తున్నారు. వీరికి దేశంలో ఆశ్రయం కల్పించి ఉపాధి చూపిస్తే, ఇప్పటికే పతనావస్థవైపు పయనిస్తున్న ఆర్థిక వ్యవస్థ మరింత కుప్పకూలుతుందన్న భయంతో బ్రిటిష్ ప్రభుత్వం వారికి హోటళ్లలో తాత్కాలికంగా ఆశ్రయం కల్పిస్తోంది. ఇలా వచ్చిన అక్రమ వలసదారుల వల్ల అడపాదడపా శాంతిభద్రతలకు సమస్య ఏర్పడుతోంది. ఇటీవల ఓ అక్రమ వలసదారుడు ఓ బ్రిటిష్ యువతిపై అత్యాచారానికి పాల్పడటంతో స్థానిక ప్రజలు భగ్గుమన్నారు. వలసదారులు ఎక్కువగా వెళ్లే దేశాలలో అమెరికాదే అగ్రస్థానం. ఆ తరువాతి స్థానాల్లో జర్మనీ, సౌదీ అరేబియా, కెనడా, బ్రిటన్, యుకె, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఉన్నాయి.ఇలా ఇతర దేశాలకు వలస వెళుతున్నవారిలో చైనా తరువాత భారతీయులదే అగ్రస్థానం. వలసలపై ఆయా దేశాలు అనుసరిస్తున్న విధానాల వల్ల భారతీయులు.. ముఖ్యంగా విద్యా ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వెళ్లే యువతపై పెను ప్రభావం పడుతుందనడంలో సందేహం లేదు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అమెరికాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఇదే పరిస్థితి ఇకపై ఇతర దేశాల్లోనూ ప్రస్ఫుటమవుతుందనడంలో సందేహం లేదు.

TO-DAY TELANGANA News Channel ఈనాటి తెలంగాణ

# అఫ్గానిస్థాన్‌పై విజయం సాధించిన బంగ్లాదేశ్



ఆసియా కప్ 2025లో భాగంగా గ్రూప్-బిలో అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలుపొందింది. 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో అఫ్గాన్ సరిగ్గా 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.టాస్ గెలిచి బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. బ్యాటర్లలో ఓపెనర్ తంజిద్ హసన్ తమీమ్ (52బీ 31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ చేశాడు. సైఫ్ హసన్ (30), తౌహిద్ హృదోయ్ (26), షమీమ్ హుస్సేన్ (11), జాకేర్ అలీ (12లి), నూరుల్ హసన్ (12లి), లిటన్ దాస్ (9) పరుగులు తీశారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ తలో రెండు వికెట్లు, ఒమర్జాయ్ ఒక వికెట్ తీశారు.తర్వాత 155 పరగుల టార్గెట్‌తో అఫ్గానిస్థాన్ బరిలోకి దిగింది. రహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), అజ్మతుల్లా ఒమర్జాయ్ (30బీ 16 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), రషీద్ ఖాన్ (20బీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), గుల్బాదిన్ నైబ్ (16), నూర్ అహ్మద్ (14), మహ్మద్ నబీ (15) పరుగులు చేశారు. 146 పరగులకే అఫ్గాన్ ఆలౌటైంది. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహ్మాన్ 3, నసూమ్ అహ్మద్, రిషద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తాజా విజయంతో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. అయితే బంగ్లా గ్రూప్ స్టేజ్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడేసింది. ఇక అఫ్గాన్ రెండు మ్యాచ్‌ల్లో ఒక విజయం, ఒక ఓటమితో 2 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. అఫ్గాన్ సూపర్ 3కు అర్హత సాధించాలంటే గురువారం శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించాల్సిందే. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ నెగ్గితే, బంగ్లా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అదే శ్రీలంక నెగ్గితే అఫ్గాన్ ఇంటి బాట పడుతుంది. తుది జట్లు బంగ్లాదేశ్- తాంజిద్ హసన్ తమీమ్, లిట్టన్ దాస్ (కెప్టెన్, వికెట్ కీపర్), సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ, షమీమ్ హొస్సేన్, నూరుల్ హసన్, నసుమ్ అహ్మద్, రిషాద్ హుస్సేన్, ముస్తాఫిజుర్ రెహమాన్, తస్కిన్ అహ్మద్ అఫ్గానిస్థాన్- సెడిఖుల్లా అటల్, రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, మొహమ్మద్ నబీ, గుల్బాదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, గజన్‌ఫర్, ఫజల్హాక్ ఫరూఖీ

## దుబాయిలో అమ్మాయి రూమ్‌కి వెళ్లిన
# హార్దిక్ పాండ్యా





టీమ్ఇండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మరోసారి వార్తల్లో నిలిచాడు. హార్దిక్ కొత్త ప్రేమను కనుగొన్నట్లు మీడియాలో చర్చ జరుగుతోంది. అందుకు సంబంధించిన కొన్ని చిత్రాలు వైరల్ అయ్యాయి. అందులో అతను ఒక మోడల్‌తో ఉన్నాడని నమ్ముతారు. అతని ఎఫైర్ కారణంగా అతను చాలాసార్లు వార్తల్లో నిలిచాడు. ఇప్పుడు ఒక చిత్రాన్ని చూసిన తర్వాత, హార్దిక్ మోడల్ మహికా శర్మతో డేటింగ్ చేస్తున్నాడా అనే రూమర్లు వస్తున్నాయి.నిజానికి, హార్దిక్ గురించి ఈ పుకార్లు రెడ్డిట్ థ్రెడ్ తర్వాత ప్రారంభమయ్యాయి. అందులో ఒక వీడియోలో మహికా సెల్ఫీ నేపథ్యంలో ఒక వ్యక్తి, మసక ప్రతిబింబం కనిపించింది. ఇద్దరి మధ్య సంబంధం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. హార్దిక్ ప్రస్తుతం ఆసియా కప్ 2025 కోసం టీమ్ ఇండియాతో దుబాయ్‌లో ఉన్నాడు. ఇద్దరూ ఇంకా తమ సంబంధాన్ని ధృవీకరిస్తూ లేదా తిరస్కరించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ మహికా శర్మ ఎవరో మీకు తెలుసా మోడలింగ్, నటనలో తన కెరీర్‌ను ప్రారంభించడానికి ముందు మహికా శర్మ ఎకనామిక్స్, బిజినెస్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె తనిష్క్, వివో, యునిక్లో వంటి బ్రాండ్‌ల కోసం అనేక మ్యూజిక్ వీడియోలు, స్వతంత్ర చిత్రాలు, ప్రకటన ప్రచారాలలో కనిపించింది. ఆమె మనీష్ మల్హోత్రా, అనితా డోంగ్రే, తరుణ్ తహిలియాని వంటి అగ్రశ్రేణి భారతీయ డిజైనర్ల కోసం కూడా ర్యాంప్‌లో నడిచింది. 2024లో మహికాకు ఇండియన్ ఫ్యాషన్ అవార్డ్స్‌లో "మోడల్ ఆఫ్ ది ఇయర్ (న్యూ ఏజ్)" అవార్డు లభించింది. హార్దిక్ పాండ్యా గతంలో నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ ఇద్దరూ మే 2020లో వివాహం చేసుకున్నారు. ఫిబ్రవరి 2023లో హిందూ, క్రైస్తవ ఆచారాల ప్రకారం తిరిగి వివాహం చేసుకున్నారు. జూలై 2024లో, వారు విడిపోతున్నట్లు ధృవీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత హార్దిక్ పేరు జాస్మిన్ వాలియాతో లవ్ రూమర్లు వచ్చాయి. కానీ ఇప్పుడు ఇద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది. విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన హార్దిక్-నటాషా.. "4 సంవత్సరాలు కలిసి ఉన్న తర్వాత, హార్దిక్, నేను పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాము. మేము మా వంతు ప్రయత్నం చేసాము. ఇది మా ఇద్దరికీ ఉత్తమమైన నిర్ణయం అని మేము నమ్ముతున్నాము. ఇది మాకు కష్టమైన నిర్ణయం, ఎందుకంటే మేము కలిసి చాలా ఆనందాన్ని, గౌరవాన్ని పంచుకున్నాము. ఒక కుటుంబాన్ని సృష్టించాము. అగస్త్యకు తల్లిదండ్రులుగా ఉండటం మాకు చాలా అదృష్టం. అతను మా ఇద్దరి జీవితాలకు కేంద్రంగా ఉంటాడు. అతని ఆనందానికి అవసరమైన ప్రతిదాన్ని మేము అతనికి ఇస్తాము" అని అన్నారు.

# ఒమన్‌తో మ్యాచ్‌కు టీమిండియాలో మార్పులు



డిఫెండింగ్ చాంపియన్ భారత్.. ఆసియాకప్ సూపర్-4లో ప్రవేశించిన ఏకైక జట్టుగా ఇప్పటివరకు నిలిచింది. ఇప్పటివరకు టోర్నీలో ఆడిన పాకిస్థాన్, యూఏఈపై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. యూఏఈపై తొమ్మిది వికెట్లతో, పాక్ పై ఏడు వికెట్లతో గెలిచి, టోర్నీలో తమ డామినెన్స్ ను చాటింది. ఈక్రమంలో టోర్నీ లీగ్ దశలో ఆఖరి మ్యాచ్ ను ఒమన్ తో ఈనెల 19న ఆడనుంది. ఈ క్రమంలో జట్టు ప్లేయింగ్ లెవన్ లో మార్పులు ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. అటు బ్యాటింగ్ తో పాటు ఇటు బౌలింగ్ లోనూ కొన్ని మార్పులు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ముఖ్యమైన మ్యాచ్ ల్లో మాత్రమే భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఒమన్ తో జరిగే మ్యాచ్ అంత అప్రధాన్యమైనది కావడంతో ఈ మ్యాచ్ లో తనకు రెస్ట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలా జరిగిన పక్షంలో అతని స్థానంలో ఫస్ట్ చాయిస్ పేసర్ గా అర్షదీప్ సింగ్ ఉంటాడనేది నిపుణలు అంచనా. ఇక ఈ మ్యాచ్ లో అర్షదీప్ ఆడితే, అరుదైన రికార్డును తను అందుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఈ ఫార్మాట్ లో 99 వికెట్లు తీసిన అర్షదీప్ మరో వికెట్ తీస్తే అంతర్జాతీయం వంద టీ20 వికెట్లు తీసిన ఏకైక భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. ఈ నేపథ్యంలో తను ఒమన్ పై ఈ ఘనత సాధించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రెండు మ్యాచ్ ల్లోనూ భారత్ అద్భుత విజయాలు సాధించి, టైటిల్ ఫేవరెట్ పేరుకు న్యాయం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఈ రెండు మ్యాచ్ ల్లో బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. అయితే సంజూ శాంసన్ స్థానంలో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన శుభమాన్ గిల్ ఆకట్టుకోలేక పోయాడు. రెండు ఇన్నింగ్స్ ల్లోనూ తను త్వరగా ఔటయ్యాడు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో అతనికి రెస్ట్ ఇచ్చే అవకాశముంది. దీంతో ఓపెనర్ గా సంజూ బరిలోకి దిగే అవకాశముంది. అలాగే మరో బ్యాటర్ గా ఫినిషర్ రింకూ సింగ్ కు తుది జట్టులో ఆడే అవకాశముంది. అలాగే హార్దిక్ పాండ్యాకు కూడా రెస్ట్ ఇచ్చి, హర్షిత్ రాణాను ఆడించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఇక సూపర్-4 షెడ్యూల్లో భాగంగా ఈనెల 21, 24, 26లలో లీగ్ మ్యాచ్ లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు గెలిచినట్లయితే, ఫైనల్ కు చేరే అవకాశముంది. ఫైనల్ ఈనెల 28న జరుగుతుంది. ఇదే జరిగితే వారం వ్యవధిలో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉండటంతో, ముందు జాగ్రత్తగా ఒమన్ తో మ్యాచ్ కు కొన్ని మార్పులు చేసే అవకాశముంది. ఇక ఆసియాకప్ ను రికార్డు స్థాయిలో ఎనిమిది సార్లు గెలిచిన భారత్.. తొమ్మిదోసారి కూడా కప్పును సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది.



# ఫైనల్‌కు నీరజ్ చోప్రా.. పాక్ ఆటగాడితో ఢీ!

వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత బల్లెం వీరుడు, గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్ చేరాడు. బుధవారం టోక్యో నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో గ్రూప్-ఏలో బరిలోకి దిగిన నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలోనే ఈటెను 84.85 మీటర్ల దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. యూజీన్ వేదికగా జరిగిన 2022 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ గెలిచిన నీరజ్ చోప్రా.. 2023లో బుడపెస్ట్‌లో స్వర్ణం సాధించి సరికొత్త చరిత్రను సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచాడు. ఈ సారి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ చోప్రాకు జర్మనీ, చెక్ రిపబ్లిక్ ఆటగాళ్లతో పాటు దాయాదీ పాకిస్థాన్ ప్లేయర్ అర్షద్ నదీమ్ నుంచి తీవ్ర పోటీ ఎదురు కానుంది. భారత్‌కే చెందిన సచిన్ యాదవ్‌తో కలిసి నీరజ్ చోప్రా గ్రూప్-ఏలో ఉండగా.. పాకిస్థాన్ ప్లేయర్ గ్రూప్-బీలో పోటీపడుతున్నాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈటెను 84.50 మీటర్ల దూరం విసరాల్సి ఉంటుంది. రెండు గ్రూప్స్ నుంచి టాప్-12 మెంబర్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.ఈ టోర్నీలో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తే.. అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో వరుసగా రెండు స్వర్ణాలు గెలిచిన మూడో జావెలిన్ త్రోయర్‌గా నిలిస్తాడు. గతంలో చెక్ లెజెండ్ జాన్ జీలెంజీ(1993, 1995), జర్మనీ ప్లేయర్ జోహన్నెస్ వెట్టర్(2019, 2022) ఈ ఫీట్ సాధించారు. ప్రస్తుతం జాన్ జీలెంజీ నీరజ్

## ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా
# స్మృతి మంధాన



భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మరోసారి ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో ఆమె హాఫ్ సెంచరీతో ఆమె సత్తా చాటింది. మంగళవారం విడుదలైన ఐసీసీ వన్డే మహిళల బ్యాటర్స్ ర్యాంకింగ్స్‌లో ఆమె తిరిగి నంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకుంది. ముల్లన్‌పూర్‌లో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో మంధాన 63 బంతుల్లో 58 పరుగులు చేసింది. కానీ ఆమె ఇన్నింగ్స్ తన జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమైంది. ఆస్ట్రేలియా సులభంగా లక్ష్యాన్ని సాధించి 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. సెప్టెంబర్ 30న ప్రారంభమయ్యే మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌నకు ముందు ప్రపంచంలోనే నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచిన మంధాన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. తొలి వన్డేలో మంధాన అర్ధ సెంచరీతో ఏడు రేటింగ్ పాయింట్లు సంపాదించింది. దీంతో ఆమె ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కైవర్-బ్రంట్ కంటే నాలుగు పాయింట్లు ముందుకు వచ్చింది. ఆమె రెండవ స్థానానికి పడిపోయింది. మంధానకు 735 రేటింగ్ పాయింట్లు ఉండగా, స్కైవర్-బ్రంట్‌కు 731 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. మంధాన తొలిసారిగా 2019లో ప్రపంచ నంబర్ వన్ వన్డే బ్యాట్స్‌మన్‌గా నిలిచింది.ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో 64 పరుగులు చేసిన ఓపెనర్ ప్రతీకా రావల్ నాలుగు స్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకోగా, టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ హర్లీన్ డియోల్ 54 పరుగులతో 43వ స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా తరఫున, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ బెత్ మూనీ 77 పరుగులతో అజేయంగా నిలిచి మూడు స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకోగా, అన్నాబెల్ సదర్లాండ్ (నాలుగు స్థానాలు ఎగబాకి), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (13 స్థానాలు ఎగబాకి) తమ జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచిన మ్యాచ్‌లో అర్ధ సెంచరీలు చేసిన తర్వాత సంయుక్తంగా 25వ స్థానానికి చేరుకున్నారు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ కిమ్ గార్త్, స్పిన్నర్ అలానా కింగ్ వన్డే బౌలింగ్

ICC

# రబాడాపై 3 నెలలు సస్పెన్షన్ చేసిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్‌లో మరోసారి డోపింగ్ వివాదం కలకలం సృష్టించింది. నెదర్లాండ్స్ ఫాస్ట్ బౌలర్ వివియన్ కింగ్మాపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మూడు నెలల నిషేధం విధించింది. డోపింగ్ టెస్ట్‌లో నిషేధిత పదార్థం వాడినట్లు తేలడంతో ఐసీసీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ సంవత్సరం మే 12న యూఏఈతో జరిగిన ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ లీగ్ 2 వన్డే మ్యాచ్ అనంతరం నిర్వహించిన డోపింగ్ టెస్ట్‌లో కింగ్మా శాంపిల్‌లో బెంజోయ్లెకాగ్నిన్ అనే నిషేధిత పదార్థం ఉన్నట్లు గుర్తించారు. ఇది కొకైన్‌కు సంబంధించిన ఒక మెటాబోలైట్, ఐసీసీ యాంటీ-డోపింగ్ కోడ్ ప్రకారం దీనిని డోపింగ్ పదార్థంగా పరిగణిస్తారు. కింగ్మా తన తప్పును అంగీకరించినప్పటికీ, ఈ పదార్థాన్ని మ్యాచ్ సమయంలో కాకుండా వ్యక్తిగత సందర్భంలో ఉపయోగించినట్లు వివరించాడు. ఐసీసీ ఈ వివరణను పరిగణనలోకి తీసుకుని, అతనిపై ఆగస్టు 15, 2025 నుంచి మూడు నెలల నిషేధాన్ని ప్రకటించింది. అయితే, ఐసీసీ ఆమోదించిన చికిత్సా కార్యక్రమంలో పాల్గొని, విజయవంతంగా పూర్తి చేస్తే అతని నిషేధ కాలాన్ని ఒక నెలకు తగ్గించే అవకాశం కూడా ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, మే 12 తర్వాత కింగ్మా ఆడిన మ్యాచ్‌లలో అతని వ్యక్తిగత రికార్డులన్నీ రద్దు అవుతాయి.

# లిటిల్ హార్ట్‌కు మహేశ్ బాబు ఫిదా

## సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్



చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు-లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉద్దేశించి మాట్లాడినట్లు- తెలుస్తోంది.

# మోదీ జీవితంపై బయోపిక్

## నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్






మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు.ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే -టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సంద్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మాద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు- ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు- నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు- ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.

# బాలీవుడ్ కు వెళ్లడానికి కారణమదే!



కీర్తి సురేష్.. సౌత్ స్టార్ హీరోయిన్ గా వరుస పెట్టి సినిమాలు చేసిన అమ్మడు ఓ వైపు హీరోయిన్ గా కమర్షియల్ మూవీస్ చేస్తూనే మరోవైపు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో కూడా ఆడియన్స్ ను మెప్పిస్తూ వస్తున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు.

అయితే కీర్తి చెప్పడమైతే చెప్పారు కానీ పెళ్లి తర్వాత అమ్మడు కొత్త సినిమా సైన్ చేయడానికి చాలానే టైమ్ తీసుకున్నారు. కీర్తి ఆల్రెడీ పెళ్లికి ముందు కమిట్ అయిన సినిమాలు రిలీజ్ అవుతున్నాయి తప్పించి ఇంతకుముందులా వరుస పెట్టి సినిమాలనైతే లైన్ లో పెట్టడం లేదు. రీసెంట్ గా మిస్కిన్ తో కలిసి చేయబోయే సినిమాను తప్పించి మరో సినిమాను అనౌన్స్ చేయలేదు కీర్తి.

దీంతో కీర్తి కెరీర్ లో స్పీడు తగ్గించారా లేక పెళ్లి తర్వాత అమ్మడికి అవకాశాలు రావడం లేదా అనుమానాలు అందరిలోనూ ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినిమాల గురించి, నెక్ట్స్ చేయబోయే మూవీస్ గురించి మాట్లాడారు కీర్తి సురేష్. ఇండస్ట్రీలో తాను ఇంకా చాలా జర్నీ చేయాల్సి ఉందని, అందుకే తొందరపడి సినిమాలు చేయడం లేదని తెలిపారు.ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనా ప్రాధాన్యమున్న సినిమాలు చేసేలా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటున్నానని, బాలీవుడ్ లో చేసిన బేబీ జాన్ తన కెరీర్లోనే కొత్త ఛాప్టర్ అని, తనను ఛాలెంజ్ చేసే క్యారెక్టర్లు, కొత్త కథల కోసం మాత్రమే తాను బాలీవుడ్ కు వెళ్లానని, అక్కడ వర్క్, కల్చర్ చాలా కొత్తగా ఉన్నాయని, అవన్నీ తెలుసుకుంటూ కెరీర్లో కొత్త విషయాలను నేర్చుకుంటున్నానని, ఈ జర్నీని చాలా ఎంజాయ్ చేస్తున్నా అని కీర్తి పేర్కొన్నారు.

# అమరావతిలో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి



నటి, నిర్మాత మంచు లక్ష్మి తన సేవా కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించారు. 'టీచ్ ఫర్ చేంజ్' అనే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా తాజాగా అమరావతి పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలను ఆమె దత్తత తీసుకున్నారు. ఇటీవల తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో పది పాఠశాలలను దత్తత తీసుకున్నామని గుర్తుచేసిన మంచు లక్ష్మి, ఇప్పుడు అమరావతిలో ఈ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ సంస్థతో పాటు మరికొందరు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. దత్తత తీసుకున్న పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. "పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే మా లక్ష్యం. పాఠశాలలకు ఏం కావాలో అవన్నీ మేం సమకూరుస్తాం" అని ఆమె పేర్కొన్నారు.తమ సేవలు కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాలేదని, ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామని మంచు లక్ష్మి

# టాలెంట్ ఉంటే అవకాశం అదే వస్తుంది

## ఎవరైనా హీరోలు కావచ్చన్న మంచు మనోజ్

ఇండస్ట్రీల్రో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చని నటుడు మంచు మనోజ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఆయన కీలక పాత్రలో నటించిన మిరాయ్ చిత్రం భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. నేను పోషించిన మహావీర్ లామా పాత్రపై ఆమెకు ఎంతో గర్వంగా అనిపించింది. అలాగే మా అక్క కూడా నాకు ప్రశంసలు అందించింది. కుటుంబసభ్యులతో కలిసి ఈ సినిమా చూడటం నాకు ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అని మనోజ్ తెలిపారు. అభిమానుల మద్దతు గురించి మాట్లాడుతూ, నేను విజయం సాధించాలని నా అభిమానులు కోరుతున్నారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఇప్పుడు నాకు ఇంత పెద్ద కుటుంబం ఉందని గర్వంగా చెప్పగలను అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గురించి ప్రస్తావిస్తూ, ఇండస్ట్రీల్రో ఇలాంటి నిర్మాతలు చాలా అరుదు. రాజీపడకుండా సినిమాలు చేస్తున్నారు అని ప్రశంసించారు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి కొడుకు మాత్రమే కాదు, ఎవరైనా హీరో కావచ్చు. మౌళీ, నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను చేస్తాను. ఆ తర్వాత మా మిరాయ్ సంచలనం సృష్టిస్తోంది. అలాగే కిష్కింధపూరి కూడా విజయాన్ని అందుకుంది. ఒకేసారి రెండు సినిమాలు హిట్ అవ్వగలవని నిరూపించాం అన్నారు. అలాగే రానున్న ఓజీ గురించి మాట్లాడుతూ, ఈ నెల తెలుగు సినిమా ఇండస్ట్రీకి మర్చిపోలేనిది. పవన్ కళ్యాణ్ గారి ఓజీ కొత్త రికార్డులు సృష్టిస్తుంది అని మనోజ్ ధైర్యంగా చెప్పుకొచ్చారు.





# ఓజి కంప్లీట్ యాక్షన్ మూవీ కాదు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా టాలీవుడ్ యంగ్ టాలెంట్ సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజి. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్. అనౌన్స్‌మెంట్ నుంచే ఓజి పై అందరికీ మంచి అంచనాలున్నాయి. ఇమ్రాన్ హాష్మీ విలన్ గా నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది. ఓజిలో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన హీరోయిన్ ప్రియాంక, సినిమా గురించి, పవన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న అనుభవం గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. ఇదిలా ఉంటే ఓజి సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచే ఇదొక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామా అని ఎంతో హైప్ ఇచ్చుకుంటూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఓజి సినిమా కేవలం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మాత్రమే కాదని, ఇందులో యాక్షన్ ను మించి ఫ్యామిలీ డ్రామా ఉంటుందని చెప్పి అందరికీ షాకిచ్చారు. పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం ఫ్యామిలీ డ్రామా చుట్టూ యాక్షన్ ఓ పార్ట్ లా ఉంటుంది తప్పించి, ఓజి కంప్లీట్ యాక్షన్ డ్రామా కాదని ప్రియాంక చెప్పారు. సినిమాలో ఓజాస్ లైఫ్ ను మలుపు తిప్పే కణ్మణి పాత్రలో కనిపిస్తానని చెప్పిన ప్రియాంక, ఇప్పటివరకు తాను చేసిన పాత్రల్లో ఈ క్యారెక్టర్ తనకెంతో స్పెషల్ అని, పవన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే ఛాన్స్ రావడం ప్రతీ రోజూ అదృష్టంగానే భావిస్తానని ఆమె చెప్పారు.